ప్రియమైన Facebookకి,

మేము Facebook దాని "ప్రామాణిక గుర్తింపు" (సాధారణంగా "అసలు పేరు") విధాన సంస్కరణకు పిలుపుకై మీకు దీనిని వ్రాస్తున్నాము[1]. Facebookను ఆన్‌లైన్ భావ వ్యక్తీకరణ మరియు సంభాషణల వేదిక వలె ఉపయోగిస్తున్న మరియు ఆధారపడుతున్న వారందరికీ సమాన విలువ మరియు సంరక్షణ అందించాల్సిన బాధ్యత Facebookకు ఉంది.

మేము మహిళల, స్వదేశీ మరియు స్వజాతీయ అల్పసంఖ్యాక సంఘాలు, LGBTQ ప్రజలు మరియు Facebook యొక్క పేరు విధానాలు సంస్కృతి పరంగా ఏకపక్షం మరియు సాంకేతికంగా దోషపూరితమని గుర్తించని ఇంటర్నెట్ వినియోగదారుల హక్కుల సంరక్షణ కోసం పని చేసే వ్యక్తుల మరియు సంస్థల సంకీర్ణం. మేము వీరికి ప్రాతినిధ్యం వహిస్తాము:

- లింగం ఆధారంగా చట్టబద్ధమైన పేర్లు కలిగి లేని లింగమార్పిడి మరియు లింగ బేధ వ్యక్తులు
- శారీరక హింస, నిర్బంధ ప్రభుత్వాల నుండి చట్టపరమైన బెదిరింపులు లేదా లింగం, లైంగికత, మతపరంగా వేధింపు లేదా రాజకీయ కార్యాచరణల నుండి వారిని వారు కాపాడుకునేందుకు మారుపేరు లేదా పేరును మార్చుకునే వ్యక్తులు
- Facebook యొక్క "నకిలీ పేరు" నివేదన ఎంపికను దుర్వినియోగంతో దాడి చేసే వారి వలన నిశ్శబ్దంగా ఉన్న వ్యక్తులు
- Facebook అభివృద్ధి చేసిన "అసలు పేర్లు" యొక్క ఏకపక్ష ప్రమాణాలకు అనుకూలంగా చట్టపరమైన పేర్లు కలిగి లేని వ్యక్తులు. [2]

ఈ విధానాలను మార్చడానికి ప్రయత్నం చేయకుండా, [3] Facebook ప్రపంచంలోని అన్ని భాగాల్లోని వినియోగదారుల పరిస్థితులను విస్మరించే, దాని వినియోగదారులను ప్రమాదానికి గురి చేసే, దాని వినియోగదారుల గుర్తింపులను అగౌరవపరిచే మరియు వాక్ స్వాతంత్రానికి భంగం కలిగించే ఒక వ్యవస్థను నిర్వహిస్తుంది.

దుర్వినియోగ నివేదికలు ప్రమాదకరమైన వినియోగదారులను నిశ్శబ్దం చేస్తున్నాయి

Facebook యొక్క ప్రస్తుత విధానాలు ప్రకారం, వినియోగదారులు "నిజ జీవితంలో" వారు ఉపయోగించే పేర్లను ఉపయోగించి ప్రొఫైల్‌లను రూపొందిస్తున్నారు. [4] వినియోగదారు మొదటిగా ప్రొఫైల్ రూపొందించినప్పుడు, Facebook ఎలాంటి గుర్తింపు నిర్ధారణను అభ్యర్థించదు.

చాలా సులభంగా ఏ వినియోగదారు అయినా తన సహచర వినియోగదారు ఈ విధానాన్ని ఉల్లంఘిస్తున్నట్లు Facebookకు నివేదించగలరు మరియు వారి నివేదనకు మద్దతు ఇచ్చే రుజువును సమర్పించాల్సిన అవసరం లేదు. ఏ వినియోగదారు అయినా ఎన్ని కావాలనుకుంటే అన్ని, తను అనుకున్న వెంటనే, లక్ష్య నివేదన ఉల్లాసాన్ని ఆనందిస్తూ నివేదికలను ఫైల్ చేయవచ్చు. దీని వలన విధానం విఫలమవుతుంది మరియు మా లాంటి సంఘాలను ప్రమాదకరమైన మరియు ప్రభావవంతమైన సాధనంతో హాని కలిగించాలనుకునే వ్యక్తులకు సహాయపడుతుంది. ఒక దుర్వినియోగ వినియోగదారు మరొక వినియోగదారును నిరవధికంగా నిశ్శబ్దం చేయగలరు.

---

[1] "వాట్ నేమ్స్ అలౌడ్ ఇన్ ఫేస్‌బుక్?" https://www.facebook.com/help/112146705538576
[2] ఇటువంటి సందర్భానికి ఉదాహరణలు కోసం అనుబంధ సూచికను చూడండి.
[3] క్రిస్ కాక్స్ పోస్ట్ చేశారు, 1, అక్టోబర్ 2014, Facebook, https://www.facebook.com/chris.cox/posts/10101301777354543.
[4] ఈ విధానాన్ని "అధికారిక" పేరు విధానం వలె కూడా సూచిస్తారు. 2014 అక్టోబర్‌లోని "వాట్స్ నేమ్స్ ఆర్ అలౌడ్ ఆన్ ఫేస్‌బుక్"ను 2015 జులైలో ("ఫేస్‌బుక్ ఈజ్ కమ్యూనిటీ వేర్ పీపుల్ యూజ్ దేర్ అథెనిటిక్ ఐడెంటిటీస్.") దానితో సరిపోల్చండి. ఇక్కడ చూడవచ్చు: https://web.archive.org/web/20141001193811/https://www.facebook.com/help/112146705538576; https://www.facebook.com/help/112146705538576.

గ్లోబల్ LGBTQ సంఘం[5], సౌత్ మరియు సౌత్ఈస్ట్ ఆసియా[6] మరియు మిడిల్ ఈస్ట్‌లోని Facebook వినియోగదారులు ఉద్దేశ్యపూర్వకంగానే "దుర్వినియోగాన్ని నివేదించు" బటన్ ఉపయోగించి వారి లక్ష్య వినియోగదారులను నిశ్శబ్దం చేయడానికి సమూహాలు (కొన్నిసార్లు Facebook యొక్క సహకారంతో కూడా)ను ఏర్పాటు చేశారని నివేదించారు. [7]

## "నిజ జీవితంలోని పేరు" ఒక ID కాదు

దుర్వినియోగ నివేదన సందర్భంలో (నివేదన యొక్క యోగ్యతతో సంబంధం లేకుండా), వారి ఖాతాలను కొనసాగించాలనుకునే వినియోగదారులు తప్పక గుర్తింపు రుజువును సమర్పించాలి. Facebook ప్రొఫైల్ పేర్లు వారి చట్టబద్ధమైన పేర్లతో సరిపోలనవసరం లేదని పేర్కొంది మరియు పలుసార్లు ప్రభుత్వం జారీ చేసిన ID అవసరం లేదని ఉద్ఘాటించింది. "దుర్వినియోగాన్ని నివేదించండి" విధానంలో Facebook అభ్యర్థించే ID రకాలు ప్రభుత్వం లేదా ప్రైవేట్ సంస్థ జారీ చేసినదైనా కావచ్చు, దానిలో వ్యక్తి యొక్క మారుపేరు లేదా "అసలు పేరు" ఉండాల్సిన అవసరం లేదు—ప్రత్యేకంగా వారికి హాని కలగకుండా రక్షణ కోసం వారి పేర్లు మార్చుకునే లింగ మార్పిడి వ్యక్తులు మరియు ఇతరుల కోసం. ప్రైవేట్ సంస్థ నుండి అందిన ID కూడా కొన్నిసార్లు వ్యక్తి యొక్క చట్టబద్ధమైన గుర్తింపుకు మరియు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు సంఖ్యకు లింక్ చేయబడి ఉంటుంది. [8]

ఈ విధానం వలన భద్రత లేదా గోప్యత కోసం వారి అసలు పేరు కాకుండా ఇతర పేర్లను ఉపయోగించే వినియోగదారులు నిజమైన ప్రమాదాన్ని ఎదుర్కొంటారు. కొన్ని సందర్భాల్లో Facebook విధానాలకు అనుగుణంగా ప్రభుత్వం జారీ చేసిన IDలను సమర్పించిన వినియోగదారుల చట్టబద్ధమైన పేరుతో ఖాతాలను పునరుద్ధరించింది, ఈ విధంగా వారిని మాజీ భాగస్వాములు, రాజకీయ ప్రోద్బల దాడులు మరియు నిజ జీవిత హింసా బెదిరింపులకు గురి చేసింది. [9]

## **Facebook** యొక్క ఆచరణ విధానం వినియోగదారులకు ప్రత్యామ్నాయ మార్గం లేకుండా చేస్తుంది

కొన్ని సంవత్సరాల నుండి, Facebook వారి సేవలోని అప్పీల్‌ల విధానంలో లోపాలు తెలిసినప్పటికీ, వాటిని పరిష్కరించలేదు. [10] **Facebook** ఆమోదించే **ID** రకం లేని వినియోగదారులకు ఎలాంటి సహాయాన్ని అందించలేదు. నోటీసు ఇచ్చిన పది రోజుల్లో **ID**లను **Facebook**కు సమర్పించాలి, ఇది ప్రతి రోజు ఇంటర్నెట్‌కు యాక్సెస్ లేని, నెమ్మదిగా పని చేసే ఇంటర్నెట్‌ను కలిగి ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్న వినియోగదారులకు అసౌకర్యంగా ఉంటుంది. పేర్కొన్న సమయ వ్యవధిలో **ID**లను సమర్పించలేకపోయిన వినియోగదారుల ఖాతాలు ఇతర వినియోగదారులతో సంభాషణను మరియు మరొక చోట ఉపయోగించడానికి ఖాతా డేటాను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని నివారిస్తూ

---

[5] చూడండి, ఉదా., జే బార్మాన్, డ్రాగ్ క్వీన్స్, అదర్ పెర్ఫార్మర్స్ అవుట్‌రేజెడ్ యాజ్ ఫేస్‌బుక్ ఫోర్సెస్ దెమ్ టూ యూజ్ దేర్ రియల్ నేమ్స్, sfist, సెప్టె. 11, 2014, http://sfist.com/2014/09/11/drag_queens_other_performers_outrag.php; సెలీనా లార్సన్, ఫేస్‌బుక్స్ రియల్ నేమ్ పాలసీ క్లెయిమ్స్ అకౌంట్ ఆఫ్ ఎథోపియన్ ఎల్‌జిబిటి యాక్టివిస్ట్, ది డైలీ డాట్, 12 జూలై 2015 http://www.dailydot.com/technology/facebook-real-name-policy-ethiopian-lgbt-activist/

[6] చూడండి, ఉదా., జే బార్మాన్, డ్రాగ్ క్వీన్స్, అదర్ పెర్ఫార్మర్స్ అవుట్‌రేజెడ్ యాజ్ ఫేస్‌బుక్ ఫోర్సెస్ దెమ్ టూ యూజ్ దేర్ రియల్ నేమ్స్, sfist, సెప్టె. 11, 2014, http://sfist.com/2014/09/11/drag_queens_other_performers_outrag.php; సెలీనా లార్సన్, ఫేస్‌బుక్స్ రియల్ నేమ్ పాలసీ క్లెయిమ్స్ అకౌంట్ ఆఫ్ ఎథోపియన్ ఎల్‌జిబిటి యాక్టివిస్ట్, ది డైలీ డాట్, 12 జూలై 2015 http://www.dailydot.com/technology/facebook-real-name-policy-ethiopian-lgbt-activist/

[7] చూడండి, ఉదా., జే బార్మాన్, డ్రాగ్ క్వీన్స్, అదర్ పెర్ఫార్మర్స్ అవుట్‌రేజెడ్ యాజ్ ఫేస్‌బుక్ ఫోర్సెస్ దెమ్ టూ యూజ్ దేర్ రియల్ నేమ్స్, sfist, సెప్టె. 11, 2014, http://sfist.com/2014/09/11/drag_queens_other_performers_outrag.php; సెలీనా లార్సన్, ఫేస్‌బుక్స్ రియల్ నేమ్ పాలసీ క్లెయిమ్స్ అకౌంట్ ఆఫ్ ఎథోపియన్ ఎల్‌జిబిటి యాక్టివిస్ట్, ది డైలీ డాట్, 12 జూలై 2015 http://www.dailydot.com/technology/facebook-real-name-policy-ethiopian-lgbt-activist/

[8] చూడండి, ఉదా., జే బార్మాన్, డ్రాగ్ క్వీన్స్, అదర్ పెర్ఫార్మర్స్ అవుట్‌రేజెడ్ యాజ్ ఫేస్‌బుక్ ఫోర్సెస్ దెమ్ టూ యూజ్ దేర్ రియల్ నేమ్స్, sfist, సెప్టె. 11, 2014, http://sfist.com/2014/09/11/drag_queens_other_performers_outrag.php; సెలీనా లార్సన్, ఫేస్‌బుక్స్ రియల్ నేమ్ పాలసీ క్లెయిమ్స్ అకౌంట్ ఆఫ్ ఎథోపియన్ ఎల్‌జిబిటి యాక్టివిస్ట్, ది డైలీ డాట్, 12 జూలై 2015 http://www.dailydot.com/technology/facebook-real-name-policy-ethiopian-lgbt-activist/

[9] చూడండి, ఉదా., జే బార్మాన్, డ్రాగ్ క్వీన్స్, అదర్ పెర్ఫార్మర్స్ అవుట్‌రేజెడ్ యాజ్ ఫేస్‌బుక్ ఫోర్సెస్ దెమ్ టూ యూజ్ దేర్ రియల్ నేమ్స్, sfist, సెప్టె. 11, 2014, http://sfist.com/2014/09/11/drag_queens_other_performers_outrag.php; సెలీనా లార్సన్, ఫేస్‌బుక్స్ రియల్ నేమ్ పాలసీ క్లెయిమ్స్ అకౌంట్ ఆఫ్ ఎథోపియన్ ఎల్‌జిబిటి యాక్టివిస్ట్, ది డైలీ డాట్, 12 జూలై 2015 http://www.dailydot.com/technology/facebook-real-name-policy-ethiopian-lgbt-activist/

[10] లీ రోల్యాండ్, నేకెడ్ స్టేటస్ రివీల్స్ వన్ థింగ్: ఫేస్‌బుక్ సెన్సార్‌షిప్ నీడ్ బెటర్ అప్పీల్స్ ప్రాసెస్, ACLU ఫ్రీ ఫ్యూచర్ బ్లాగ్, 25 సెప్టె. 2013, https://www.aclu.org/blog/naked-statue-reveals-one-thing-facebook-censorship-needs-better-appeals-process.

లాక్ చేయబడతాయి. మినహాయించబడిన వినియోగదారులు వారి ఖాతాలకు యాక్సెస్ హక్కు కోసం అప్పీల్ చేసుకునే అవకాశం లేదు.

**ID** విధానం వినియోగదారు డేటాకు హానికరంగా మారింది

**Facebook**కు వారి గుర్తింపు సమాచారాన్ని పంపాలని నిర్ణయించుకున్న వినియోగదారులకు వారి సమాచారం సురక్షితంగా ఉంటుందని చెప్పారు, కాని **Facebook** ఆ డేటాను ఏ విధంగా నిర్వహిస్తుందో అనే దాని గురించి సమాచారాన్ని పేర్కొనలేదు. వినియోగదారులు తరచూ వారి **ID** పత్రాలను అన్ఎన్క్రిప్టెడ్ ఇమెయిల్‌ల్లో **Facebook**కు పంపుతారు—ప్రత్యేకంగా రాజకీయ పనులను నిర్వహించే వినియోగదారులు వారి చేసే పనులపై నిఘా ఉంటుంది కనుక వారికి సంబంధించి ఇది చాలా ప్రమాదకరం.

ఈ విధానం వలన చట్టబద్ధమైన సమస్యలు సంభవిస్తున్నాయి

అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాల ప్రకారం, సంస్థలు మానవ హక్కులను గౌరవించే మరియు వారి వలన సంభవించే లేదా దోహదపడే ఏదైనా దుర్వినియోగాలకు ప్రత్యామ్నాయ మార్గాలను అందించే బాధ్యత కలిగి ఉండాలి.[11] పక్షపాత వైఖరితో వినియోగదారులను మినహాయించే విధానం కూడా యూరోపియన్ యూనియన్ నిబంధనలను[12] మరియు యుస్ పౌర హక్కుల చట్టాల స్ఫూర్తిని[13] ఉల్లంఘిస్తుంది. Facebook ఈ విధానాలు మరియు ఆచరణలను కొనసాగిస్తే, ఇది మహిళలు మరియు ఆడ పిల్లలకు, LGBTQ వ్యక్తులకు మరియు పలు ఇతరులకు హానికరమైన స్థలంగా పేరు పొందవచ్చు.ఇది మరింత ఖచ్చితమైన డేటా సంరక్షణ అవసరాలు ఉండే దేశాల యొక్క ఆగ్రహానికి గురయ్యే అవకాశం కూడా ఉంది. సంస్థ ప్రపంచంలోని అన్ని భాగాల్లోని దాని ప్రస్తుత మరియు భావి వినియోగదారులకు ఎలాంటి పక్షపాతం లేకుండా సరైన సేవను అందించాలనుకుంటే, ఇది తప్పక దాని వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా ఉండాలి.

ప్రతిపాదిత విధాన మార్పులు

ఒక సంకీర్ణంగా, మేము Facebook దాని విధానం మరియు ఆచరణలో కింది మార్పులు చేయడం ద్వారా మొత్తం వినియోగదారుల గౌరవం, భద్రత మరియు భావ వ్యక్తీకరణ హక్కులకు మద్దతు ఇస్తామని వారి మాటను నిలబెట్టుకోవాలి:

- డిఫాల్ట్‌గా వారి సైట్‌లో కలం పేర్లు మరియు చట్ట వ్యతిరేక పేర్లను అనుమతించడానికి వాగ్దానం,
- అసలు పేరు విధానం అమలులో ఉన్నంత కాలం, తాత్కాలిక భద్రత వలె:
    - o అసలు పేరు విధాన దుర్వినియోగ నివేదనలను సమర్పిస్తున్న వినియోగదారులు వారి వాదనకు మద్దతుగా ఆ వినియోగదారు యొక్క చట్టపరమైన గుర్తింపును నివేదనకు గల కారణాలతో సమర్పించాలి;

---

[11] మానవ హక్కులు మరియు బహుళ జాతీయ సంస్థలు మరియు ఇతర వ్యాపార సంస్థల సమస్యపై సెక్రటరీ-జనరల్ యొక్క ప్రత్యేత ప్రతినిధి, గైడింగ్ ప్రిన్సిపల్స్ ఆన్ బిజినెస్ అండ్ హ్యూమన్ రైట్స్: ఇంప్లిమెంటింగ్ ది యునైటెడ్ నేషన్స్ "ప్రొటెక్ట్, రెస్పెక్ట్ అండ్ రెమడీ" ఫ్రేమ్‌వర్క్, 21, మార్చి 2011, U.N. పత్రం. A/HRC/17/31, http://www.ohchr.org/Documents/Publications/GuidingPrinciplesBusinessHR_EN.pdf [2 సెప్టెంబర్ 2015న యాక్సెస్ చేయబడింది]. ప్రైవేట్ ఇంటర్నెట్ ప్లాట్‌ఫారమ్‌లతోసహా ఆన్‌లైన్‌లో మానవ హక్కుల గుర్తింపును ప్రేరేపించే రహస్య గోపనానికి గుర్తింపు బలపడుతుంది. చూడండి: UN హ్యూమన్ రైట్ కౌన్సిల్, రిపోర్ట్ ఆఫ్ ది స్పెషల్ రాపోర్టీర్ ఆన్ ది ప్రమోషన్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ ది రైట్ ఆఫ్ ఫ్రీడమ్ ఆప్ ఓపినియన్ అండ్ ఎక్స్‌ప్రెషన్, డేవిడ్ కాయే, *16, 20,* 22 మే 2015న, U.N. డాక్. A/HRC/29/32,ఇక్కడ అందుబాటులో ఉంది: http://www.ohchr.org/EN/HRBodies/HRC/RegularSessions/Session29/Documents/A.HRC.29.32_AEV.doc [2 సెప్టెంబర్ 2015న యాక్సెస్ చేయబడింది].

[12] హాంబర్గ్ ప్రొటెక్షన్ అధికారులు Facebook తప్పక జర్మన్ చట్టం ప్రకారం జర్మన్ వినియోగదారులు కలం పేర్లు ఉపయోగించడానికి అనుమతించాలని ఆర్డర్ చేశారు (జులియా ఫియోరెట్టి, జర్మన్ రెగ్యులేటర్ ఆర్డర్స్ ఫేస్‌బుక్ టు అలో సూడోనేమ్స్, రూటర్స్, 28 జులై 2015, http://www.reuters.com/article/2015/07/28/us-facebook-germany-pseudonyms-idUSKCN0Q21U620150728). దీనిని కూడా చూడండి నడియా కాయేలి, న్యూ రిపోర్ట్ షోస్ యూరోపియన్ డేటా ప్రొటెక్షన్ అథారిటీస్ ఆర్ టేకింగ్ ఫేస్‌బుక్స్ క్వశ్చనబుల్ టర్మ్స్ ఆఫ్ సర్వీసు సీరియస్లీ, EFF, 26, ఫిబ్రవరి 2015, https://www.eff.org/deeplinks/2015/02/new-report-shows-european-data-protection-authorities-are-taking-facebooks

[13] చూడండి, ఉదా. కాల్. సివిల్ కోడ్ § 51 et seq.

- ప్రభుత్వ ID సమర్పించకుండా వారి గుర్తింపులను నిర్ధారించడానికి వినియోగదారులకు ఒక అనువర్తన విధానాన్ని రూపొందించాలి.
- గుర్తింపు సమాచారం ఎక్కడ మరియు ఎలా, ఎంత కాలం మరియు ఎవరు యాక్సెస్ చేయగలరు వంటి అంశాలను పేర్కొనడం ద్వారా ఈ విధానం యొక్క సాంకేతిక వివరాలు మరియు పత్రాలను సమర్పించండి.
- PGP లేదా ఎన్‌క్రిప్ట్ చేయబడిన సంభాషణ యొక్క మరొక సాధారణ ఫారమ్ ఉపయోగించి గుర్తింపు సమాచారాన్ని సమర్పించే అవకాశాన్ని వినియోగదారులకు అందించండి, దీని ద్వారా వారు సమర్పించే విధానంలో వారి గుర్తింపు సమాచారాన్ని సంరక్షించుకోగలరు.

- ఖాతాలకు యాక్సెస్‌ను నిలిపివేయడానికి తీసుకునే ఏదైనా నిర్ణయంపై తగిన కారణాలను పేర్కొనండి మరియు ఖాతాలు లాక్ చేయబడిన వినియోగదారులకు ఒక స్పష్టమైన అప్పీల్ చేసే విధానాన్ని అందించండి, ఉదాహరణకు రెండవ సమీక్షను అభ్యర్థించే హక్కును అందించడం, వేరొక రకం రుజువును సమర్పించడం మరియు భద్రతకు సంబంధించిన సందర్భంలో నేరుగా నిజమైన Facebook ఉద్యోగులతో మాట్లాడటం వంటివి.

మేము Facebook దాని పేరు విధానానికి బలిష్టమైన మరియు అర్థవంతమైన మార్పులు చేయడానికి వారితో పని చేయడానికి సిద్ధంగా ఉన్నాము మరియు మొత్తం Facebook వినియోగదారుల హక్కులు మరియు వాక్ స్వాతంత్ర్యాన్ని నిర్ధారించడానికి ఈ విధానాలను మెరుగుపరచడంలో పాల్గొనే అవకాశాన్ని కోరుకుంటున్నాము. కాని మేము ఈ విధానం ద్వారా నష్టాలు ఎదుర్కొన్న ప్రతి ఒక్కరితోనూ సంభాషించడానికి సామర్థ్యం గల సంఘాలతో కూడా చర్చిస్తున్నాము. ఈ కారణంగానే మేము ఈ ప్రతిపాదిత మార్పులకు **31** అక్టోబరులోపు సమాధానం ఇవ్వాలని Facebookకు సూచిస్తున్నాము. మా సంఘాలు ఈ విధానం ప్రస్తుతం తెచ్చిపెట్టిన సాధారణ నష్టాలను గుర్తించాయి మరియు మేము ప్రాథమిక మార్పులు జరిగే వరకు మేము సూచనలను ఇవ్వడం ఆపుము.

సంతకం,